క్లుప్తంగా

క్షీరాభిషేకం



ఖానాపురం : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా జనగణన, కులగణనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఒత్తిడితేనే జనగణన, కులగణనకు ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు సహదేవ్, విజయ్, శ్యామ్, ఖలీల్, అనిల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఆర్టిస్ట్‌కు సన్మానం



నర్సంపేట : పట్టణానికి చెందిన మైక్రో ఆర్టిస్ట్ శ్రీరామోజు జయకుమార్‌ను ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, దాసోజు శ్రావణ్‌కుమార్ ఆదివారం విశిష్ట పురస్కారం అందించి సన్మానించారు. సుమారు 30 ఏళ్లుగా సమాజ హితం కాంక్షిస్తూ సూక్ష్మ కళాకండాలతో సమాజానికి సందేశాన్ని ఇస్తున్నారంటూ అభినందించారు. వరంగల్‌లోని శ్రీభద్రకాళి భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా జయకుమార్‌ను సత్కరించారు.

నేటి నుంచి శిక్షణ శిబిరాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట, లక్నేపల్లి, మహేశ్వరం, గురిజాల, ఇటుకాలపల్లి జెడ్పీ హైస్కూళ్లతోపాటు మోడల్ స్కూల్‌లో నేటి (సోమవారం) నుంచి ఈనెల 19 వరకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని ఎంఈఓ కొర్ర సారయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లిష్, క్రీడలు, చిత్రలేఖనం, పెయింటింగ్, వ్యాయామం, యోగా, కంప్యూటర్ విద్య, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు.

మండలంలో..

వర్ధన్నపేట : నేటి (సోమవారం) నుంచి మండలంలోని వర్ధన్నపేట, ఇల్లంద, కట్ర్యాల ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు డ్రాయింగ్, డ్యాన్స్, కరాటే, స్పోర్ట్స్, క్రాఫ్ట్, గేమ్స్, స్పోకెన్ ఇంగ్లిష్, తదితర అంశాలపై ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తామని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆయన ఆదివారం మాట్లాడారు. విద్యార్థులు సెలవులను వృథా చేయకుండా నైపుణ్యాలను పెంపొందించుకునేలా శిక్షణ ఉంటుందని చెప్పారు. శిక్షణ పొందే విద్యార్థులకు ప్రభుత్వం స్నాక్స్ అందిస్తుందని తెలిపారు.

ఆర్థికసాయం



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కంచ కుమారస్వామి తండ్రి కట్టయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్ ఆదివారం రూ.11 వేల సాయం అందజేశారు. తొలుత కట్టయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు మొగిలి కేశవరెడ్డి, బోడ భద్రు, గుర్రం రవి, భూక్య రవీందర్, భానోతు భానోతు దేవ్‌సింగ్, అబ్బదాసి భాస్కర్, మరపాల వీరస్వామి, మొర్రి కట్టయ్య, బర్ల యాకయ్య, భూక్యా బాల్‌సింగ్, బండి రమేశ్, మేడి సుధాకర్, మరాతి కట్టయ్య, రామగోని రవి, లింగాల సారంగం, ముత్యాల సారంగం, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

రాయపర్తి : మండలంలోని బురహాన్‌పల్లికి చెందిన బొంత కర్రయ్య ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి వేర్వేరుగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇంతల వీరారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, గిరగాని రాజు, కప్పల అనిల్, పీరని ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రానికి చెందిన రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పెద్ది వెంట మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, తదితరులున్నారు.

బాబోయ్ ఎండలు..

- ఉదయం 10 నుంచి రోడ్లు నిర్మానుష్యం
- జాగ్రత్తలతోనే ప్రాణాలకు రక్షణ



నిర్మానుష్యంగా మారిన నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట రోడ్డు

నర్సంపేట : కొద్ది రోజులుగా ఎండలు మండుతున్నాయి. వడగాలులు తారెత్తిస్తున్నాయి. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. బాబోయ్ ఎండలు.. అంటూ బెంబేలెత్తుతున్నారు. వృద్ధులు వడదెబ్బతో మృత్యువాత పడుతున్న ఘటనలూ చోటు చేసుకుంటున్నాయి. ఎండల నుంచి రక్షించుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు తెలుపుతున్నారు.

ఉదయం 8 గంటల నుంచి..

ఉమ్మడి జిల్లాలో ఉదయం 8 గంటల తర్వాత ఎండల తీవ్రత పెరుగుతోంది. డీహైడ్రేషన్ బారిన పడి పలువురు మృత్యువాత పడ్డారు. వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఎక్కువగా నీరు తీసుకోవాలని, పళ్ల రసాలు సేవించాలని సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని, తలకు టవల్ కప్పుకోవాలని, టోపీ ధరించాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం పగటి వేళ ఉష్ణోగ్రతలు 40 నుంచి 44 డిగ్రీలు నమోదు అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. రాత్రివేళల్లో 26 నుంచి 27 డిగ్రీలు నమోదు అవుతుండడం గమనార్హం. రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు..

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇప్పటికే చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. తద్వారా ప్రయాణికులు, బాటసారులకు కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వాహనదారులు వ్యాఖ్యానిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు, దుకాణాదారులు, యువజన సంఘాలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకొస్తే బాటసారుల దాహార్తిని తీర్చే అవకాశం ఉంటుంది. తద్వారా ఎండ నుంచి కొంత మేరకు రక్షణ లభిస్తుందన్నది జగమెరిగిన సత్యం.

ఆస్పత్రులకు బారులు..

వడదెబ్బ లక్షణాలతో పలువురు బాధితులు ఆస్పత్రుల వద్ద క్యూ కడుతున్న పరిస్థితి నెలకొంది. వరంగల్‌లోని ఎంజీఎంలో వడదెబ్బ బాధితుల తాకిడి పెరిగినట్లు వైద్యాధికారులు తెలిపారు. నర్సంపేట, హనుమకొండ, జనగామ, మానుకోట, పరకాల, భూపాలపల్లి వంటి పట్టణాల్లోనూ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు వడదెబ్బ బాధితులతో కిక్కిరిసిపోతున్నాయి.



బైక్‌పై హెల్మెట్, టవల్స్‌తో వెళ్తున్న దృశ్యం

వడదెబ్బ లక్షణాలివే..

తొలుత గొంతు తడారిపోతుంది. చిన్నారులు గగ్గోలు పెడతారు. పెద్దలు చిరాకు స్వభావం కలిగి ఉంటారు. కళ్లు లోపలికి పోవడం, నోటిలో, నాలుకపై తేమ తగ్గడం, మూత్రం తగ్గడం వంటివి వడదెబ్బ లక్షణాలుగా చెప్పవచ్చు. ఇలాంటి లక్షణాలున్న వ్యక్తులను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించాలి.

పక్షుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

- ప్రత్యేకంగా దాణా, నీటి వసతి

దుగ్గొండి : ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో పక్షులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండడం పరిపాటి. ఈ తరుణంలో మండలంలోని పొనకల్‌లో చిరు ప్రాణులకు పెద్ద సాయం చేసేలా కార్యాచరణ చేపట్టారు. గ్రామ పంచాయతీ పరిధిలో పక్షుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాటికి నీరు, దాణా ఏర్పాటు చేశారు. పల్లె ప్రకృతి వనం, గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణ, నర్సరీ, రచ్చబండ సభా ప్రాంగణాల్లో మట్టి పాత్రలకు తాడు కట్టి ఎత్తైన చెట్లు, బాల్కనీలు, వసారాలకు వేలాడ దీశారు. వాటిలో నీరు, దాణా ఉంచారు. గ్రామస్తులను చైతన్యం చేసేలా 'వీలైతే నీళ్లు పోద్దాం.. కుదిరితే దాణా వేద్దాం..' అంటూ ప్లకార్డులు ఏర్పాటు చేశారు. పక్షుల సంరక్షణ కోసం ఏర్పాట్లు చేసిన పొనకల్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని ప్రజలు అభినందిస్తున్నారు.



పొనకల్ పల్లె ప్రకృతి వనంలో పక్షులకు నీటివసతి కల్పిస్తున్న సిబ్బంది

బీజేపీ మండల కమిటీ ఎన్నిక



వర్ధన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న అనిత సత్యం

వర్ధన్నపేట : సంస్థాగత నిర్మాణంలో భాగంగా బీజేపీ స్థానిక మండల కమిటీని మండల అధ్యక్షురాలు కొండేటి అనిత సత్యం ఆదివారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా న్యాలం సాయిలు, ఆలకుంట్ల రేణుక, గడల సుభాశ్, కొత్తూరి రవి, ప్రధాన కార్యదర్శులుగా సింధం శ్రీనివాస్, ఆకోజు సాంబయ్య, కార్యదర్శులుగా శ్రీరాముల సంపత్, భూక్యా రాధిక, నాగులగాని లక్ష్మి, కొండేటి అమాబి, కోశాధికారిగా ఎర్రం సుశీలతోపాటు 23 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడంలో కమిటీ కీలకమన్నారు. సభ్యులు, బాధ్యులు సమన్వయంతో పని చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు రాయపురం కుమారస్వామి, పెద్దూరి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : బీజేపీ మండల కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా కలకోటి సహదేవ్, అనబత్తుల విజయ్, ఉపాధ్యక్షులుగా మండవ నరేశ్, గోలి అరవింద్‌రెడ్డి, కొడిమాల యాకస్వామి, చంద్రశేఖర్, కార్యదర్శులుగా కిరణ్, సునీత, రమేశ్, శ్రావణి, కోశాధికారిగా కనకదుర్గ ఎన్నికయ్యారు.



నల్లబెల్లి : మండల కార్యవర్గం

నల్లబెల్లి : బీజేపీ మండల కమిటీ మండల అధ్యక్షుడు తడక వినయ్‌గౌడ్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గుర్రపు నరేశ్, సింగిరెడ్డి యాదగిరి, బత్తిని కుమారస్వామి, భూక్య మైబూ, ప్రధాన కార్యదర్శులుగా గుగులోతు తిరుపతి, ఈర్ల నాగరాజు, కార్యదర్శులుగా బూర కృష్ణ, మర్రి నాగరాజు, గుంపుల రాజు, పున్నం కృష్ణమూర్తి, కోశాధికారిగా మురికి మనోహర్‌రావులతోపాటు కార్యవర్గ సభ్యులను నియమించారు.

మండల ప్రధాన కార్యదర్శిగా విజయ్



విజయ్

నర్సంపేట : బీజేపీ చెన్నారావుపేట మండల ప్రధాన కార్యదర్శిగా అమీనాబాద్‌కు చెందిన మురహరి విజయ్‌ను జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా విజయ్ మీడియాతో మాట్లాడారు. మండలంలోని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా రమేశ్

సంగెం : మండలంలోని ఎల్గూర్ స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలోని దుర్గమ్మ, హనుమాన్, పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ రమేశ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా జీజుల సమ్మయ్య, ఉపాధ్యక్షుడుగా మోహన్, కన్వీనర్‌గా రమేశ్, కో–కన్వీనర్ మహేందర్, కోశాధికారిగా వెంకన్న, ఆర్గనైజర్‌గా శాఖపురి రత్నాకర్, కల్చరల్ కమిటీ సభ్యులుగా ప్రవీణ్, మురళీ, వీరన్న, వెంకన్న, సురేందర్, వెంకటేశ్, హరిలాల్, శివశంకర వరప్రసాద్, అనిల్, రాజు ఎన్నికయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

వర్ధన్నపేట : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలిలా.. పట్టణానికి చెందిన సింగరబోయిన రాజు, రెహ్మాన్ ద్విచక్ర వాహనంపై ఎస్సీ కాలనీ నుంచి యాదవ కాలనీకి వెళ్లడానికి జాతీయ రహదారి మీదుగా ప్రయాణిస్తుండగా ఎదురుగా వచ్చిన ఓ లారీ ఢీకొట్టింది. లారీ అతి వేగంగా ఢీకొట్టడంతో రాజు కాలు విరిగిపోగా రెహ్మాన్ తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సమ్మెను జయప్రదం చేయండి



నల్లబెల్లి : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, కార్మికులకు నష్టం కలిగించేలా అనేక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కడియాల వీరాచారి, సమ్మయ్య, గంగారావు, లింగయ్య, నారాయణ స్వామి, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

- ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రమేశ్

నర్సంపేట : కేంద్రంలోని బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతోందని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ తెలిపారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన పార్టీ డివిజన్ కమిటీ సమావేశానికి రమేశ్ మాట్లాడారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చి నియంతృత్వ పోకడలతో మత రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. రైతులు, కూలీలు, కార్మికుల హక్కులను కాలరాస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ పాలన నుంచి దేశాన్ని కాపాడేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని శ్రేణులను కోరారు. ఈనెల 12 నుంచి తలపెట్టిన పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు, నాగెల్లి కొమురయ్య, డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ మాషుక్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఆర్ఆర్' సేవలు అభినందనీయం

రాయపర్తి : మండల ప్రజలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ అన్నారు. మండలంలోని ఏకేతండా హనుమాన్ భక్తులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.30 వేల విలువైన మైక్‌సెట్‌ను ఆదివారం ఆయన అందజేసి మాట్లాడారు. ప్రజలు అడిగిన వెంటనే సాయం అందించడానికి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ముందుకొస్తుండడం హర్షణీయమని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామానికి చెందిన బోడ వీర్యానాయక్‌కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5 వేల సాయం అందజేశారు. కార్యక్రమాల్లో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, గారె నర్సయ్య, ఐత రాంచందర్, పరుపాటి రవీందర్‌రెడ్డి, పెరటి యాదవరెడ్డి, గబ్బెట యాకయ్య, రాము, కోల సంపత్, యూసుఫ్, నారాయణ, మూనావత్ రవి, హలావత్ రమేశ్, మాలోతు వసుంధర్, మూనావత్ శంకర్, బానోతు దేశ్యా తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి



విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఎంఈఓ సారయ్య

- ఎంఈఓ కొర్ర సారయ్య

నర్సంపేట : విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని ఎంఈఓ కొర్ర సారయ్య కోరారు. సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లిష్ సమ్మర్ క్యాంపు ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఎంఈఓ సారయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కమ్యూనికేటివ్ ఇంగ్లిష్‌పై దృష్టి సారించాలని చెప్పారు. అన్ని శాస్త్రాలను అధ్యయనం చేసేందుకు భాష ఉత్తమ సాధనమన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గోగుల ప్రభాకర్‌రెడ్డి, స్పోకెన్ ఇంగ్లిష్ ట్రైనర్ హన్మంతరావు, అడ్వకేట్ బీటీ.షా, అధ్యక్షులు గొంగళ్ల అశోక్, పిడుగు కమల్, చేపూరి ప్రశాంత్, షేక్ బాబర్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన బోధన

- హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి

ఖానాపురం : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన లభిస్తుందని హైస్కూల్ హెచ్‌ఎం చంద్రమౌళి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు శారద, స్వప్న తెలిపారు. మండలంలోని కొత్తూరులో ఆదివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనేక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో పిల్లలను చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రజలను కోరారు.



బడిబాట కార్యక్రమంలో హెచ్‌ఎం, తదితరులు

కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం శ్రీధర స్వామి, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, స్కూల్ అభివృద్ధి కమిటీ కన్వీనర్లు మోతీలాల్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నెక్కొండ : ఆత్మీయ సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలలో 2004–05 విద్యా సంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంలో మునిగి తేలారు. నాటి ప్రధానోపాధ్యాయుడు అప్పారావు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మల్లికార్జున్, వీరయ్య, శంకర్‌బాయ్, మదన్ మోహన్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు.

నెక్కొండ : స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులు స్థానిక వాసవి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమేళనంలో నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు ఇనుగాల వెంకట్‌రెడ్డి, సమ్మిరెడ్డి, దొణికెన రాజేందర్, గర్నెపల్లి ప్రతాప్‌రెడ్డి, దుర్గా స్వామి, నవీన్‌రావు, వసంతకుమారి, ఉమాదేవి, యాసం కుమారస్వామి, వెంకటేశ్వర్లు, దేసు కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 2003–04 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను పూలు చల్లుకుంటూ సాదరంగా ఆహ్వానించారు. పాఠశాలకు రూ.20 వేల విలువైన సౌండ్ సిస్టమ్, సైన్స్ ల్యాబ్ పరికరాలు బహూకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్‌బాబు, దేవేందర్‌రావు, రామబ్రహ్మచారి, విద్యాసాగర్, సత్యనారాయణ, ఉదయలక్ష్మి, సునీత, రాధిక, సారంగపాణి, చిదురాల సంపత్, జి.మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట రూరల్ : కమ్మపల్లి హైస్కూల్‌లో..



పర్వతగిరి : జెడ్పీ హైస్కూల్‌లో..

రాయపర్తి : మండలంలోని కొలన్‌పల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో 2004–05 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు లకావత్ విజయ్, ప్రకాశ్, కుమార్, నగేశ్, జనార్దన్, ప్రవీణ్, ఆలాపన, శ్రీలత, కల్పన, చిన్న, శ్రీలత, స్వాతి, సునీత, మమత తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి నిరవధిక సమ్మె



సమ్మె వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రంగయ్య, నాయకులు

- ఆర్టీసీ డిపో జేఏసీ నాయకులు రంగయ్య, వేణు

నర్సంపేట : ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయకుంటే ఈనెల 7నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని నర్సంపేట డిపో జేఏసీ నాయకులు కొలిశెట్టి రంగయ్య, గొలనకొండ వేణు, వేముల రవి, జీకే.స్వామి, లడె శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని డిపో ప్రధాన ద్వారం ఎదుట సమ్మె వాల్‌పోస్టర్లను అద్దె బస్సుల డ్రైవర్లతో కలిసి ఆదివారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు 2021, 2025 పీఆర్సీలు అమలు చేయాలని, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పన్యా, రాజు, కొమ్మాలు, బీడీ.రాజు, యుధిష్టిర్, కొమురయ్య, సురేందర్, సునీత, సుమీల, నరేశ్, సంతోశ్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.